ప్రధాన సమస్యలపై చర్చ



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గాడి కాసు

చోడవరం: ప్రజాసమస్యల పరిష్కారం దిశగా మండల పరిషత్ సమావేశం జరిగింది. ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావడంతో వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.

చోడవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గాడి కాసు అధ్యక్షతన మంగళవారం జరిగింది. బడ్జెట్, మండల పరిషత్ ద్వారా జరుగుతున్న పనులపై ఎంపీడీవో శ్యామ్‌సుందర్ సభలో నివేదించారు. వివిధ విభాగాల అధికారులు ఆయా శాఖల పనితీరు, ఆ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాల వివరాలు సభలో వివరించారు. ప్రధానంగా ఎన్ఆర్‌జీఎస్ ఉపాధి పనులు, ప్రాథమిక పాఠశాలల్లో విద్యాప్రమాణాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. మండల వ్యవసాయాధికారి తులసీ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ, తహసీల్దార్ తిరుమలరావు, వైస్ ఎంపీపీలు బుద్ద గంగరాజు, బైన కుమారిఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నూకాలమ్మ సంబరాలు

కొత్త అమావాస్య సందర్భంగా పలు గ్రామాల్లో నూకాలమ్మ జాతరలను ఘనంగా నిర్వహించారు. నాగ దేవతల నృత్యాలు, పులివేషాల ప్రదర్శనలు, గరగల ఊరేగింపులో తీన్‌మార్ డప్పు ల మోతలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలను సందర్శించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

చోడవరం: ఉదయం నుంచి వేలాదిమంది భక్తుల అమ్మవారి దర్శించుకునేందుకు తరలిరావడంతో స్థానిక నూకాలమ్మ ఆలయం కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేక విద్యుత్ సెట్లతో అలంకరించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి మొ క్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవారి గటాల ఊరేగింపు కనులపండువగా సాగింది. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

చీడికాడ: స్థానిక నూకాంబిక ఆలయంలో అమ్మవారిని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మంగళవారం దర్శించుకుని పూజలు చేశారు. స్థానికులు అభ్యర్థన మేరకు ఆలయం మండప నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కె.కోటపాడు జెడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ, స్థానిక ఎంపీపీ కురచా జయమ్మా, వైఎస్సార్‌సీపీ మండల అధ్య క్షుడు గొల్లవిల్లి రాజుబాబు, దేవరాపల్లి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరావు, పాలసొసైటీ అధ్యక్షులు పరువాడ అప్పారావు పరువాడ మహేష్, యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు పాల్గొన్నారు.

రావికమతం: మండలంలోని పలు గ్రామాల్లో నూకాలమ్మ అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నూకాంబిక ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



నర్సీపట్నం: నూకాలమ్మ పండగను నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అబిడ్‌సెంటర్‌లోని దేవాలయం వద్ద వేకువజాము నుంచి బారులు తీరారు. డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు దంపతులు, డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, ఈవో సాంబశివరావు స్వాగతం పలికారు. దళితవాడ నుంచి అమ్మవారి ఘటాలు డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు ఇంటికి చేరుకున్నాయి. సన్యాసిపాత్రుడు కుటుంబ సభ్యులు ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి అమ్మ వారి గరగలు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నాయి. సీఐ రమణయ్య, ఎస్ఐ గోవిందరావు పోలీసు బందోబస్తు చేశారు. నర్సీపట్నం, బలిఘట్ట, పెదబొడ్డేపల్లి ప్రజలు పండగను నిర్వహించారు.



చోడవరంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తదితరులు

నాతవరం: మండలంలో జిల్లేడుపూడి గ్రామంలో వెలసిన శ్రీబుచ్చెంపేట నూకాలమ్మ తల్లి పండగ అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి విశాఖప ట్నం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నలుమూలలు నుంచి అధిక సంఖ్యలో భక్తులుతరలివచ్చి. అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి బారులు తీరి వేచి ఉన్నారు. వేలాది మంది తరలిరావడంతో రోడ్లులన్నీ కిక్కిరిసిపోయాయి. నర్సీపట్నం రూరల్ సీఐ రమణయ్య, నాతవరం ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. చెర్లోపాలెం, యం.బెన్నవరం, మర్రిపాలెం,డి.యర్రవరం,నాతవరం గ్రామాల్లో నూకాలమ్మ జాతరలు ఘనంగా నిర్వహించారు.

మాడుగుల/మాడుగుల రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో నూకాలమ్మ జాతరలు ఘనంగా నిర్వహించారు. మాడుగుల పట్టణంలో నూకాలమ్మ కాలనీ వాసులతో పాటు, దేవాదయ శాఖ ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహించారు. కె.జె.పురం చెరకు కాటా ఆవరణలో గల నూకాంబిక అమ్మవారిని స్థానికులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ జామి రమణబాబు, పంచాయతీ కార్యదర్శి పెంకి శివ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి మాలాధారణ దీక్ష మంగళవారంతో ముగిసింది. మండలంలో వీరనారాయణం, జంపెన, ముకుందపురం తదితర గ్రామాలల్లో అమ్మవారిపండగ నిర్వహించారు.

రోలుగుంట: పలు గ్రామాల్లో నూకా లమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన ఉత్సవాల్లో జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

దేవరాపల్లి గ్రామగ్రామాన నూకాంబిక అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. ఎం.అలమండలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక సర్పంచ్ దాడి జగన్, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి, వీఆర్‌వో పోతల శంకరరావు తదితరులు డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికారు. మామిడిపల్లిలో అమ్మవారిని జెడ్పీటీసీ కర్రి సత్యం, స్థానిక సర్పంచ్ కర్రి సూరినాయుడు దర్శించుకుని పూజలు జరిపారు. ఎ.కొత్తపల్లిలో స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి ప్రత్యేక పూజలు జరిపారు. కాశీపురం, వేచలం గ్రామాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

కె.కోటపాడు : మండలంలోని కె.కోటపాడు, గొండుపాలెం, గొంపవానిపాలెం, చౌడువాడ, దాలివలస తదితర గ్రామాల్లో నూకాలమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. కె.కోటపాడులో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, శ్రీకాంత్ శ్రీను, ఆర్బీకే చైర్మన్ డోకల అప్పలనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొండుపాలెంలో అన్నసమారాధన జరిపారు. మాజీ సర్పంచ్ బండారు రామస్వామిపాత్రుడు, నాయుడు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మండలంలో బుచ్చెయ్యపేట,వడ్డాది, కేపీ అగ్రహారం,ఆర్.భీమవరం,పెదపూడి,కొమళ్లపూడి, తురకలపూడి తదితర గ్రామాల్లో నూకాలమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆర్.భీమవరంలో జిల్లా స్థాయి గుర్రం,కేపీ అగ్రహారంలో ఎద్దుల పరుగు పందెంలు నిర్వహించారు. విజేతలకు నాయకులు బహుమతులు అందించారు.

మాకవరపాలెం: మండలంలో మాకవరపాలెం, వజ్రగడ, కొండలఅగ్రహారం, సుభద్రయ్యపాలెం, జి.వెంకటాపురం, బూరుగుపాలెం, తామరం, రాచపల్లి, తదితర గ్రామాల్లో మంగళవారం నూకాలతల్లి పండగను వైభవంగా నిర్వహించారు. దాలింపేటలో ఉగాది నాడు నూకాంబిక అమ్మవారి పండగను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



రావికమతం: ఆలయం వద్ద భక్తులు



కాశీపురం నూకాంబిక ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



నూకాలమ్మతల్లిని దర్శించుకున్న జెడ్పీటీసీ లక్ష్మీరమణమ్మ దంపతులు, ఆలయకమిటీ



నాతవరం : శ్రీబుచ్చెంపేట నూకాలమ్మ ఆలయం వద్ద..



కె.కోటపాడు : పూజ చేస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



తారువలో సూరిబాబు కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదల పాలిట సంజీవనిగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఓ ప్రమాదంలో గాయపడిన తారువ గ్రామానికి చెందిన రాయపురెడ్డి సూరిబాబుకు మంజూరైన రూ.10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అతని కుటుంబ సభ్యులకు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు. సూరిబాబు స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత నెల 11న స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవతో సూరిబాబుకు రూ.10 లక్షలు మంజూరైంది. తమ కుటుంబానికి అండగా నిలిచిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకు సూరిబాబు, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దేరు ఆధునికీకరణతో చోడవరానికి మేలు

చోడవరం: పెద్దేరు రిజర్వాయర్ ఆధునికీకరణకు ప్రభుత్వం ఇటీవల రూ.84.40 కోట్లను మంజూరు చేసిందని, దీనివల్ల చోడవరం నియోజకవర్గంలో 12వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం తెలిపారు. వ్యవసాయానికి, రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఈ రిజర్వాయర్ కాల్వల ఆధునికీకరణ పనులకు రూ. 84.40 కోట్లు నిధులు మంజూరు చేశారని ధర్మశ్రీ తెలిపారు. రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో లేని బుచ్చెయ్యపేట మండలంలో దిబ్బిడి, పి.భీమవరం గ్రామాల పరిధిలో ఉన్న భూములకు కూడా ఈకాల్వ నీరు అందించాలని ముఖ్యమంత్రిని కోరామని, ఆయన సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఈ గ్రామాలు కూడా కలిస్తే మరో 4వేల ఎకరాలకు సాగునీరుఅందుతుందన్నారు.

గోరుముద్దతో సంపూర్ణ పౌష్టికాహారం



వేములపూడి హైస్కూల్‌లో విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ఎంపీటీసీ వెంకటేష్



విద్యార్థులకు రాగిజావను అందజేసిన జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్



హైస్కూల్‌లో విద్యార్థులకు రాగా జావ అందిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ అప్పలనర్స

నర్సీపట్నం: గోరుముద్దతో పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి తెలిపారు. గోరుముద్ద మెనూలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాగి జావ పంపిణీని మండలంలో పలు పాఠశాలలో ప్రారంభించారు. యరకన్నపాలెం ఎంపీపీ స్కూల్, వేములపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పంపిణీని ప్రారంభించి, మాట్లాడారు. రాగి జావ పంపిణీతో విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోళెం వెంకటేష్, సర్పంచ్ కసిరెడ్డి నారాయణమ్మ, విద్యా కమిటీ చైర్మన్ దాలితల్లి, హెచ్‌ఎంలు శెట్టి మోహన్‌రావు, ఆళ్ల వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాగి జావ పంపిణీని కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, స్కూల్ కమిటీ చైర్మన్ బేతిరెడ్డి విజయ్ ప్రారంభించారు.

మాకవరపాలెం: మండలంలోని మాకవరపాలెం,తామరం పాఠశాలల్లో జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి, వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంఈవో నరేష్‌పాల్గొన్నారు.

నాతవరం: స్థానిక హైస్కూల్‌లో మంగళవారం రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు, ఎంఈవో తాడి అమృత్‌కుమా ర్ వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైల పోతురాజు, సర్పంచ్ గోలగాని రాణీ, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, హెచ్‌ఎం శివరాంప్రసాద్ పాల్గొన్నారు.

కె.కోటపాడు : చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన రాగిజావ పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా పాల్గొని మాట్లాడారు.ఎంఈవో టి.మధుమూర్తి, హెచ్‌ఎం బోళెం సూర్యనారాయణమూర్తి, పీఎంసీ కమిటీ చైర్మన్ బోకం సత్యనారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదిరెడ్డి వెంకటరావు, ఎంపీటీసీ బంగారి లక్ష్మి, ఆర్బీకే చైర్మన్ డోకల అప్పలనాయుడు పాల్గొన్నారు. చౌడువాడలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీరాజేష్ పాల్గొన్నారు.

దేవరాపల్లి: స్థానిక మెయిన్ ఎంపీపీ స్కూల్‌లో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి ,ఎంపీడీవో సీహెచ్.సుబ్బలక్ష్మి, ఎంఈవో సీహెచ్. రవీంద్రబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, హెచ్‌ఎం అవుగడ్డ కృష్ణస్వామినాయుడు ప్రారంభించారు. మామిడిపల్లి ఎంపీపీ స్కూల్‌లో జెడ్పీటీసీ కర్రి సత్యం, స్థానిక సర్పంచ్ కర్రి సూరినాయుడు ప్రారంభించారు. కొత్తపెంటలో సర్పంచ్ రొంగలి వెంకటరావు విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. ఎ.కొత్తపల్లిలో స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, హెచ్ఎం. వై.స్వర్ణలత విద్యార్థులకు రాగి జావ అందజేశారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక హెచ్‌ఎం బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాగి జావను పంపిణీ చేశారు.

మాడుగుల/మాడుగుల రూరల్: స్థానిక ఆర్‌సీఎం పాఠశాలలో రాగి జావ పంపిణీని ఎంపీపీ రామధర్మజ, ఎంఈవో దేముడమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిముదు రమణమ్మ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనాదు శ్రీనువాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా పాల్గొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో రాగిజావ పంపిణీని ప్రారంభించారు. కె.జె.పురం హైస్కూలు, ఎంపీపీ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ జామి రమణబాబు ప్రారంభించారు. ఎం.కోడూరు ఎంపీపీ, హైస్కూలు విద్యార్థులకు స్థానిక పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్ తదితరులు రాగిజావ పంపిణీ చేశారు.

చోడవరం రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రాగజావ పంపిణీని మంగళవారం మర్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక వెంకట సత్యారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, ఎంఈవో శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ బేరా సత్యారావు తదితరులు పాల్గొన్నారు. బెన్నవోలులో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు రాగిజావ పంపిణీని ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ రాగిజావ పంపిణీ మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది.

బుచ్చెయ్యపేట : మండలంలోని అన్ని పాఠశాల్లో మంగళవారం రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. వడాదిలో జెడ్పీటీసీ దొండా రాంబాబు, సీతయ్యపేటలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు,డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ,డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు,వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, వైఎస్సార్‌సీపీ వడ్డాది టౌన్ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి,మండల సర్పంచ్,ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మరిసా నాని,దేవర అప్పారావు,ఎంఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని అప్పలరాజుపురం ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ కురచా జయమ్మ, సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు తదితరులు రాగి జావ పంపిణీచేశారు. వరహాపురం ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ గొళ్ళవిల్లి చిన్నమ్మలు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గొళ్ళవిల్లి రాజబాబు పంపిణీ చేశారు.

రోలుగుంట: మండలంలోని పలు పాఠశాలల్లో రాగిజావ పంపిణీ చేశారు. శరభవరం యూపీ పాఠశాలలో వైస్ ఎంపీపీ దోసపత్ని వరలక్ష్మి, రోలుగుంట జెడ్పీ ఉన్నతపాఠశాలలో హెచ్‌ఎం ఈర్లె అప్పారావు, జె.నాయుడుపాలెంలో సర్పంచ్ బగుడు వెంకటరమణ రాగిజావ పంపిణీ చేశారు.



డీసీసీబీ డైరెక్టర్‌గా అంకంరెడ్డి పార్వతి



పార్వతిని డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన పత్రాన్ని చూపుతున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: డీసీసీబీ డైరెక్టర్‌గా అంకంరెడ్డి పార్వతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత తెలిపారు. నాతవరం మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు అంకంరెడ్డి జమీలు డీసీసీబీ డైరెక్టర్‌గాపనిచేస్తూ ఇటీవల మరణించారు. జమీలు స్థానంలో ఆయన సతీమణి పార్వతిని డీసీసీబీ డైరెక్టర్‌గా నియమిస్తూ కార్పొరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

పార్టీ కోసం పనిచేసేవారికి గుర్తింపు

అంకంరెడ్డి జమీలు స్థానంలో ఆయన సతీమణి పార్వతిని డీసీసీబీ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. జమీలు మరణించిన వెంటనే నాతవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా పార్వతిని నియమించామన్నారు. డీసీసీబీ డైరెక్టరుగా అవకాశమివ్వాలని వ్యవసాయశాఖ మంత్రిని కోరామని, మొదట్లో సాంకేతిక సమస్య కారణంగా, తర్వాత ఎన్నికల కోడ్ కారణంగా కొంత జాప్యం జరిగినా.. చివరకు న్యాయం జరిగిందన్నారు. జమీలు కుటుంబానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తగిన గుర్తింపు ఇచ్చారన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే కృషితో ధాన్యం కొనుగోలుకు గడువు పెంపు



విలేకరులతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

నాతవరం: ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కృషితో ధాన్యం కొనుగోలు గడువును పెంచారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైల పోతురాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి విలేకరులతో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు సమయం ముగిసే సరికి మండల వ్యాప్తంగా రైతులు వద్ద ధాన్యం అధికంగా ఉన్నట్టు చెప్పారు. ఈవిషయాన్ని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారని తెలిపారు. మంత్రి, కలెక్టరు రవి పట్టాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి గడవు పెంచేలా కృషి చేశారని చెప్పారు. ఈనెల 27వ తేదీ వరకు రైతులు వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, నాతవరం సర్పంచ్ గోలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శెట్టి లచ్చబాబు, వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల్లో రక్తహీనత నివారణకు కృషి



మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

నాతవరం: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ వెలుగు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తే రక్తహీనత నివారణ సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం మర్రి లక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, జ్యోతి అంగన్‌వాడీ కార్యకర్తలు వసంత, సత్యవతి, రాజేశ్వరి, వరలక్ష్మి, వెలుగు సీఏలు వాసు, మణిరాజ్ పాల్గొన్నారు.

స్పందన వినతులపై విచారణ

మాకవరపాలెం: స్పందన వినతులపై రెవెన్యూ అధికారులు విచారణ చేశారు. భీమబోయినపాలెం పంచాయతీలో సుమారు 60 మంది ఇళ్లస్థలాల కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో వినతులు అందజేశారు. కలెక్టర్ ఆదేశాలతో మంగళవా రం ఆర్ఐ జెట్టి, హౌసింగ్‌సిబ్బంది గ్రా మంలో విచారణ చేశారు. వారివద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఆర్ఐ తెలిపారు.

తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలి

కె.కోటపాడు : వచ్చే నెలలో ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. కె.కోటపాడు హైస్కూల్‌లో పది విద్యార్థులతో మంగళవారం ఆమె మాట్లాడారు. ఇప్పటి వరకూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను రివిజన్ చేసుకోవాలని ఆమె సూచించారు.

ఉచిత ఆధార్ సేవలు

రావికమతం: కొత్తకోటలో గుమ్ముడు రామారావు మీసేవ కేంద్రంలో ఈ నెల 22 నుంచి 31 వరకూ చిన్నపిల్లలకు ఆధార్ కార్డులు ఉచితంగా జారీ చేసేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నారు. 5 ఏళ్లలోపు పిల్లలకు కార్డుల జారీకి నమోదు చేస్తామని నిర్వాహకుడు శేఖర్ తెలిపారు. బర్త్ సర్టిఫికెట్,తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు తీసుకు రావాలన్నారు.